సాహితీస్రవంతి

కథానిక

పండిత సన్మానం

సి. విజయలక్ష్మి

దిగంత విభ్రాంతమైన మొగల్ సామ్రాజ్యచక్రవర్తి షాజహాన్ ఆనాడు కొలువు దీరి వున్నాడు. మంత్రి సామంత దండనాయకులూ సర్వదర్శ విస్తృతులైన రాష్ట్రవేత్తలూ రాజనీతి విశారదులూ ఉలేమాలూ కవులూ మౌల్వీలూ క్రైస్తవ పాదిరీలూ కవి పండిత గాయక శిఖామణులూ పాదుషా దాసదాసీ పరివారంతో దర్బారు క్రిక్కిరిసి కిటకిట లాడుతోంది. నవరత్న ఖచితమైన నెమలి సింహాసనంపై షాజహాన్ రాజఠీవితో ఆసీనుడై గులాబీ పువ్వుని ఆఘ్రాణిస్తూ అంత రెక్కలకంటే స్వచ్ఛంగావున్న తన దాడీని అప్పుడప్పుడు సవరిస్తూ పూర్వస్మృతులు నెమరవేస్తూ విషాద గంభీరఛాయలు వెలార్చుతోన్న నేత్రాలతో దర్బారు నలుదిశలనీ కలియజూస్తున్నాడు. ఆయనకి ఉపరూప లావణ్య తారుణ్య విలసితలయిన అందాలభామలు వింజామరలతో విసురుతున్నారు. చెవులు చిక్కబొయేటంతగా ఏ దిక్కునుండీ ఎలాంటి శబ్దం రావడంలేదు.

చెవులకీ కుండలాలు, చేతికి రత్నాలు పొదిగిన పుంటాకంకణం పైన కాస్త్రీది పండిత కాల్వా పాలభాగంపై గంధపురేఖలు. వాటిపై ముక్కంటి మూడోకన్నులా ఎర్రని కాంతుల్ని విరజిమ్మే కుంకుమబొట్టు అరమ్గిన జామపండుఛాయ కాస్త్రికి పాషుకోళ్ళు; వేదవేదాంగ పురాణేతిహాసాలలో అనన్య సామాన్యమైన పాండిత్య కౌండిన్యాన్ని ప్రదర్శించి మొగల్ దర్బారులో సంస్కృత భాషావిభాగానికి విద్యాధికారి - కవికులాలంకార, అష్టభాషా విశారద మహాపండిత తారకానాథశాస్త్రి సుందరగంభీర స్వరం. అంధకారాన్ని అకస్మాత్తుగా చీల్చి దూసుకుపోయే మెరుపులా, అంతవరకూ దర్బారును ఆవరించిన నిశ్శబ్దాన్ని పటాపంచలు చేసింది సంస్కృత పారస్య భాషీ అలంకారశాస్త్రానికి మేలిబంగారు తూడువులను అలంకరించి గీర్వాణ భాషా పదూటిని అలంకరించిన ఆంధ్రదేశ యువక విద్వాంసుడైన జగన్నాథుడు రసగంగాధరాన్ని రచించి పండిత సభముందుంచిన యీదినం నిజంగా పుదినం అపూర్వ ప్రతిభాసంపన్నుడైన ఈ యువక పండితుడు మాస్యుడూ రాజసన్మాన్యుడుగనీ, నేటి పండితసభ అభిప్రాయపడుతోంది. ఈ మా అభిప్రాయంతో మొగల్ సామ్రాజ్య పేనాని అయిన అసఫ్‌ఖాన్ వీర వతంసులూ సాహితీవేత్తా సూఫీ వేదాంతపుంగవులయిన దారా షుకా రాకుమారులూ అంగీకరిస్తారనీ తమ ఆదరాభిమానాలను యీ యువక పండితునిపై వర్షించి హర్షం వెలిబుచ్చుతారనీ గాఢంగా విశ్వసిస్తున్నాం అని అ ముసలి వగ్గు తన ఆసనంలో కూర్చున్నాడు. వెంటనే దర్బారు కరతాళ ధ్వనులతో ప్రతిధ్వనించింది

ఏడీ ఆ యువక పండితుడు? . అతని పేరు? పాదుషా అయినవిని చూచేందుకు అత్రుత కనవర్తూ, ప్రశ్నించాడు

కరకృష్ణేంద్ర కాంతి అధఃకరించు అధ్వ్యద్భుతమైన ధోవతీ, ఎర్రని పండిత కాల్వా ధరించిన జగన్నాథుడు వెంటనేలేచి, పాదుషా సింహాసనం వొద్దకివెళ్ళి వొంగి సలామ్‌చేసి, తన స్థానం దగరికి వెనక్కి నడుస్తూ వొచ్చి నిలబడ్డాడు

నాపేరు జగన్నాథుడంటారు జహాపనా" జవాబిచ్చాడు

పూర్తిగా నెరిసిన కనుబొమల్ని ముడిచి, జగన్నాథునిపై తన దృష్టిని పాదుషా సారించాడు

జగన్నాథా మేం పండిత్‌జీ అభిప్రాయాన్ని పాదరంగా విన్నాం. వయస్సులో పిన్నవాడివిగానే కనిపిస్తున్నా నీ పాండిత్య ప్రాభవాలతో త్రిలింగ దేశానికేగాక యావద్భారత ఖండానికీ ఆకలంక గౌరవాన్ని సంతరించి పెట్టిన నీలోటి యువక విద్వాంసులకి ఆశ్రయమిచ్చినందుకు మేం నిజంగా గర్వపడుతున్నాం. వారుమాచించినవిధంగా నీకీనాడు మా నిండు దర్బారులో పండిత సన్మానం చేయాలని అభిలషిస్తున్నాం మా మొగల్‌వంశ ఆప్రతిహత ప్రతిష్ఠని కించపరచని విధంగా ఏమి కావాలో కోరుకోవయ్యా! కడంతొక్కే తురంగాలా? మదంబట్టిన మదగజాలా? మాణిక్య రాసుల్ని వొలకబోసే మదిమాన్యాలా? దన కనక వస్తువాహనాలా? ఏవికావాలో కోరుకో ప్రసాదిస్తాం

"మదు బట్టిన మాతంగాలూ, కదంతొక్కే తురంగాలూ ధనధాన్యరాసులూ నేటిమీదా నా మనస్సు పోవటంలేదు ప్రభూ

"బ్రాహ్మడి వనిపించావయ్యా! బళ్ళర్యా లేకపోతే అనందం ఎక్కడిది? ఆనందం లేనివాడు మనిషి జీవచ్ఛవంతో సమానంగదా! జీవితాన్ని హాయిగా అనుభవించి ఆనందించమనేగా అల్లా ప్రతిమనిషికీ యీ జన్మ ప్రసాదించింది?'

వేటాడుతూ వెంటాడుతోంది. నా గుండె. గొంతుక గుండా బయటపడకుండా అంతరంగం అటకాయిస్తోంది జహపనా"

పైన అల్లావున్నాడు కింద భూమివుంది. సింహాసనంలో మేం వున్నాం. వీళేం పర్వాలేదు, పెద్దపులులూ,నాగుపాములూ అడవుల్లో

చిత్తం షహజాదా మీరు చెప్పింది సత్యమే, కాని దన కనక ధాన్యరాసుల్ని కరిగించి నోట్లో పోసుకోము కదా ప్రభూ

అయితే మానవ హృదయాన్ని మత్తెక్కించి, మైమరపించే అందాల విపాలు కావాలా? అని చిరునవ్వునవ్వి ప్రజాసమక్షం కోసం వొరచూపుతో, పాదుషా సంజ్ఞ చేయగ మరుక్షణం. ద్రాక్షాసీసాయం వున్న బంగారు కలశాన్ని తలపై వుంచుకొని మందగమనంతో వొక పారసీక సుందరి ప్రవేశించి. పాదుషా మధుపాత్రలో అసవాన్ని నింపి. మెరుపు తీగలా అదృశ్యమైంది. వెంటనే పాత్రని భాజేశాడు పాదుషా.

"ఏంకావాలి చెప్పవేం' విషా, హుషారూ, కలియబోసిన పాదుషా స్వరం ప్రశ్నించింది

జవాబు లేదు

"మదిరకావాలా? వలపు మిఠారి గావాలా? రెట్టించాడు

భయం దయ్యంలా వట్టి పీడిస్తోంది దెబ్బతిన్న పెద్దపులిలా అసమానం

వెంటనే జగన్నాథుడు గొంతును సవరించుకొని—

ఇయం సుందరీ మస్తక న్యస్తకుంభా
కుచం భూషణం చారుచేలం వసానాం
వమస్తస్య లోకస్య చేతః ప్రవృత్తిః
గృహాత్వా మదేన్యజ్ఞయావతిక భాః
పయోచే గజాలి సవా వాజి రాజిం
నవిత్తేచ చిత్తం మదీయం కదాచిత్
ఇయం సుందరీ మస్తకన్యస్త హస్తా

'లవంగీ కురంగీ దృగంగీ కరోతు' అంటూ అతుపూగా నొక్కివూపుతో చెప్పేటప్పటికి పండిత సభలో కలకలం మిన్నుముట్టింది! దాంతో

ఖామోష్ అని పిడుగుపడ్డ ధ్వని షాజహాన్ కంఠంనుండి వినిపించి ది. అంతాకిక్కురు మనకుండా నిశ్శేస్తులయ్యారు (ద్రాక్షసవాన్ని సేవించిన పాదుషా కళ్ళుకోపంతోఎర్రబారాయి "ఏం కోరుతున్నావ్!' కళ్ళురిమి అడిగాడు షాజహాన్

స్వర్గకలశాన్ని శిరంపై విరుకొని, అయదారుణమైన దాడి చేలాన్ని ధరించి సమస్త లోకాన్నీ తన కటాక్షంతో వేలుకొని వెళ్ళిపోయిన ఆ సుందరిని తప్ప నేనేమీ కోరను ప్రభూ," హృదయంలోని వజ్రసంకల్పాన్ని జగన్నాథుని కంఠం ధ్వనించిది దాంతో షాజహాన్ కళ్ళు చింతనిప్పులై పోయాయి

జగన్నాథా, ఎక్కడ ఎవరికో ఏం మాట్లాడు తున్నావో తెలుస్తోందా? ఉచితాను చిత్త పరిజ్ఞానాన్ని కోల్పోయి, మొగల్ రాజాంతఃపురమహోన్నతసాంప్రదాయాన్ని గౌరవ మర్యాదల్ని గేలిజేసి, దర్బారు ఆదారాల్ని మంటగలిపి, ఎంతటి మహోన్మత్త దురహంకారంతో, మా అంతఃపుర పరిదారిక కావాలని మమ్మే అడిగేటంత పాహసం మోహాంధత నిన్నావరించిందా? గర్జించాడు షాజహాన్ వెంటనే పండిత తారకానాథశాస్త్రి తోకొక్కిన త్రాచులా, బుసలు కొడుతూ మహోగ్రరూపం దాల్చాడు.

చిత్త ప్రభూ! మీరన్నది అక్షరాలా సత్యం. కండ కావరంతో కళ్ళకి పొరలు గమ్మగా కూసిన కాకుహూతలని కుక్కుకీ చెప్పుగాక వప్పుడుచిస్తుందా? పరమ పవిత్రమైన హైందవ ధర్మానికీ, పతివ్రతగంగా ప్రపంచాలా యుగయుగాలనుండీ అవిచ్ఛిన్నంగా పరిరక్షింపబడుతూ వొస్తోన్న వర్ణధర్మానికీ, మహోత్కృష్టమైన దికసాంప్రదాయానికీ, విరుద్ధమైన పాపండవాంశను వెలువరించిన ఈఅప్రాచ్యుని జిహ్వని వేలుకోట్ల తుండేలుగా నరికినా పాపంలేదు ప్రభూ! పాపం లేదు, దీప్రబ్రహ్మడనీ విద్యారణ్య కాయనాది ఉద్దండ వేద పండిత ప్రకాండులకి నిలయమైన ఆంధ్ర దేశస్థుడనీ, కరుణించి దర్బారులో ప్రవేశార్హత కల్పించ జేసినందులకు విశ్వాస ఘాతకులా ప్రవర్తించిన ఈతడు దండనార్హుడు సనాతన ధర్మానికి ఆలవాలమైన గోదావరీ మండలంలో ముంగొడలో సద్బ్రాహ్మణ కుటుంబ పంజాయిడి న ఇతడు తులిసి పనమలోని గంధాలు మొక్క గోముఖ వ్యాఘ్రం పయోముఖ విషకుంభం బ్రాహ్మణుడని భావించడానికి పరిగణించడానికి ఏమాత్రం వీల్లేని ఇతడు, మానవత్వంహరించిన ద్విపాద పశువు '

పండిట్‌జీ, కొంచెం కాంతిందండి షాజహాన్

"హైందవధర్మం వైదిక సంప్రదాయం విశ్వాస హుతుకత్వం పాపండత్వం, మానవత్వం గూర్చి పండితులవారు పెలవిచ్చారు పండితసభవిన్నది పాదుషావారు ఆలంకించారు. అయితే పండితులవారి ప్రవచనాలు గూర్చి జహపనా ఏమనుకొంటున్నారో మాత్రం నాకు తెలియదు

మరి నువ్వేమనుకొంటున్నావ్? సూటిగా ప్రశ్నించాడు షాజహాన్

ఉభయులఅభిప్రాయాల్నీ నమస్కారంతో తిరస్కరిస్తున్నందుకు మన్నించండి ' వినయంతో వంగి జవాబిచ్చాడు జగన్నాథుడు

హిందూ బ్రాహ్మణుడివైన నువ్వు మహామ్మదీయ దాసికన్యని అందునా మాఅంతఃపుర పరిదారికను చేబట్టాలనే అసంబద్ధపు వాంఛ రాజధిక్కార నేరంగాదా?

"పాదుషా వారూ పండిత లోకమూ ప్రశాంతచిత్తంతో సావధానంగావింటే కొన్ని విషయాలు మనవిజేస్తా కడుణాసముద్రుడైన శరణాగతుణ్ణి చేరేందుకు మానవుడు వివిధ తరుణోపాయాల్ని కనుగొన్నాడు. ధర్మం న్యాయం, నీతి, సోదర మానవులపై పాసుభూతి, సర్వమానవ సమత్వం ప్రబోధించి మానవుణ్ణి మాధవుని వద్దకి జేర్చేందుకు హైందవ, బౌద్ధం జైనం ఇస్లాం మతాలు వివిధ మార్గాలు మారాలు విన్నమైనా మానవుడొక్కడే. మతాలు వేరయినా మానవత్వం వొక్కటే. పరబ్రహ్మ స్వరూపి అయిన ఆ పరమాత్ముని జేరేందుకు వొక్కొక్క మనిషి తనకు నమ్మకమున్న ఒక్కోమతాన్ని అనుసరిస్తాడు. రామ్ అన్నా రహీంఅన్నా వొక్కడే. పరమాత్మ దృష్టిలో సర్వమానవులూ సమానమైనప్పుడు హిందూ బ్రాహ్మణుడనీ మహ్మదీయ దాసీ కన్య అనే తరతమ భేదాలు మానవ నిర్మితాలయిన కృత్రిమ కోట గోడలు గాదా జహపనా? పాదాక్రాంతుడై అలోచించండి పాండవుల ఉదినవత్రులూ సూఫీ వేదాంత తత్వమూ అన్నదు పార్వభౌములు ప్రతిపాదించినదీనే యిలాహా' నీద్దా తమూ ఈ పరమ సత్యాన్నే రుజువు చేయడంలేదా? ఈ మహోన్నత సిద్ధాంత ప్రబోధంద్వారా, అణువణువూన తొణికిసలాడే మానవత్వాన్ని ప్రసారంచేసిన పాదుషావారి తాతపాదులు ఈ సర్వమత సమత్వ సిద్ధాంతాతరణికి ప్రబలమోహరణగాదా? తమ సువిశాల సామ్రాజ్యంలో హిందూ మహమ్మదీయ భావైక్యతని ప్రవర్తిల్లజేసి భారత జాతీయ సమైక్యతకి బీజాల్ని వేసిన ఆయన సర్వదా ప్రశంసార్హుడు అకృషి ఫలితంగానే నేటి ఈ దర్బారులో ముస్లిం హిందూ సరసన హైందవ దర్శనాధ్యక్షత అనీనుడవడానికి అవకాశం కలిగింది అని యింకా మాదబోతుండగా మధ్యలో పండిట్‌జీ జోక్యం కలుగజేసుకొన్నాడు.

అపాద్యం పాపండత్వం మూర్తీకరించిన కూతలు ప్రభూ! నీ గాండ్రింపాదు బెబ్బులిలా

తొందర పడకండి అనవసరంగా ఆవేశ పడకండి, అంతేకాదు! అక్బర్ పాదుషావారు మహమ్మదీయులైనా హిందూ రాజపుత్ర శ్రీ మహారాణి జోధ్‌బాయిని తమ పవిత్ర కళత్రంగా స్వీకరించారు హిందూ మహమ్మదీయ రక్తాల సమ్మిశ్రిత పరిణామే గదా తమ తండ్రి జహంగీర్ సార్వభౌములు?

"దైవాంశ సంభూతులైన అక్బర్ సార్వభౌముల హిందూ కన్యను వివాహమాడారు గాబట్టి తాను ఈ మహమ్మదీయ దాసికన్యని పెళ్ళాడతానంటాడా ప్రభూ! నక్కెక్కడ? నాగలోక మెక్కడ? సార్వభౌముణికి సామాన్యునికి పోలికా? ఉత్తమ శ్రోత్రియ కుటుంబంలో జన్మించిన యీతడు అన్యమతానికివెందిన అంతఃపుర పరిదారికను చేబట్టుతాననడం, వివేక భ్రష్టతకీ, వర్ణ సాంకర్యానికీ ధర్మగ్లానికీ మూలకందం. పరమ పవిత్రమైన సనాతన ధర్మానికి గొడ్డలి పెట్టు. నద సద్వివేక పరిజ్ఞాన శూన్యుడై దారుణ మోహాంధకారంలో దాసీదాన్ని చేబట్ట దానికి సిద్ధపడ్డ ఈ పామరుని మాటలు నా హృదయంలో కోటికోట్ల బాకుపోట్లని గ్రుచ్చుతున్నాయి ప్రభూ అనేక పడుతున్నారు పండితులవారు.

బలహీనులూ మతధర్మాలూ,మానవులు తమ సౌకర్యానికీ సౌందర్యానికీ ఏర్పరచుకొన్నవే గాని మానవ హృదయానికి చేరిందరాని బంధనాలుగా తయారయ్యేందుకు కాదు ప్రభూ సంభవ్యవస్థలో ఎనిపాలబనసర్వులూ సంతోషంగా నిర్వర్తి చేయడం ఏర్పరిచిందే వర్ణ ధర్మం మనిషికి మనిషికి మధ్యన కృత్రిమ సరిహద్దుల్ని నిర్మించే ధర్మం అధర్మమే గాదు అమానవత్వం గూడా పరమ పవిత్రగిరిస్థుడూ సర్వ ధర్మ విదితుడూ బ్రాహ్మణోత్తముడైన పరాశర ముసీంద్రుడు బెస్త కన్య అయిన మత్స్యగంధిని జేరి వ్యాసుణ్ణి మహోగ్ర తపస్సంపన్నుడైన విశ్వామిత్రుడు వేశ్యయైన మేనకవల్ల పతిప్రతాలా అయిన శకుంతలనూ కన్నాడు. అయినా పరాశర విశ్వామిత్ర ముసీంద్రుల్ని నాటి బ్రాహ్మణీకం వెలి వెయ్యలేదు సరికదా, శిరాలపై పెటుకొని బ్రహ్మరథం పట్టింది. వేదవ్యాస ముసీంద్రుడు, కౌరవ పాండవ వంశ పితామహుడుగా మహాభారతేతిహాస కావ్య కర్తగా ప్రసిద్ధికెక్కాడు శకుంతలకి జన్మించిన భరతునివల్ల యీ దేశానికి భరతవర్షమనే నామం సంప్రాప్తించింది. ఎక్కడికుంది? మరెక్కడిగోత్రం, ఇక్కడ వర్ణసాంకర్యం మతాలు వేర్పరినంత మాత్రాన మానవ హృదయంలోని మమతలు గూడా వేరుగా వుంటాయనుకోవడం పట్టి ప్రభు అంతేగదు భగవంతుని దృష్టిలోకి తన్నంగానే నేరం మానవత్వానికి తీరని అపరాధం తీరని అపరాధం జహపనా తీరని అపరాధం మతానికి మమతకి హద్దే లేదు ప్రభూ గంగా లహరిలా పరిచింది. జగన్నాథుని సమాధానం

ఈ అభినవ దార్వాకుని మాటల్ని యిహ నేను వినలేను ధర్మ సాంకర్యం సరసనారా జీర్చింది జీర్ణించుకో బోయిన తతడు దైవ దోహి, మత భ్రష్టుడు ప్రభూ" పండితులవారు ఎట్టరాని వుద్రేకంలో వొణికి పోతున్నారు, ఆయన్ని కూర్చోమని షాజహాన్ సజ్ఞచేశాడు

ఏమయ్యా అక్బర్ పాదుషావారు తమ వివాహం ద్వారా, హిందూ ముస్లిం ఐక్యత కోసం ప్రయత్నించిన మాట నిజమే అయితే ఆ పెళ్ళి వెనక మొగల్‌సామ్రాజ్య సుస్థిరత్వమనే నిర్దిష్ట రాజకీయ ప్రయోజనం గూడా నిగూఢంగా దాగి వుందనే సత్యాన్ని మరచావేమో?' చిదునవ్వు నవ్వాడు మళ్ళీ కొనసాగించాడు

'అయినా . దైవదూత, భూమ్మీద అల్లా ప్రతినిధీ అయిన పాదుషా వారెక్కడ? పూట కొంపలో పుట్టి మా ఆశ్రయాన్ని ఆశించి ఆంధ్రదేశాన్నుండి వలస వొచ్చిన నీ వెక్కడ? పోలిక సమంజసంగా వుందా? దాడీ సర్దుకోంటూ అన్నాడు షాజహాన్.

నూదులవంటి ఆ మాటలు జగన్నాథుని హృదయానికి సూటిగా వెళ్ళి గుచ్చుకొన్నాయి వొక్కసారి వేదనిట్టూర్పు విడిచాడు

అక్బర్ పాదుషావారితో పోలిక పెట్టుకొనే ఔచిత్యం ఆవివేకినికాదు జహపనా!... అయితే ఒక్క విషయంలో మాత్రం మాయిద్దరికీ పోలికుంది. అతి పేద కుటుంబంలో నేను పుట్టాను రాజ్యభ్రష్టుడై దేశాంతరగతుడై కారడవుల్లో తలదాచుకొంటున్న అసహాయస్థితిలో హుమయూన్ పాదుషావారికి అక్బర్ సార్వభౌముడు జన్మించాడు. తమ పుత్రుని జన్మ దినోత్సవాన్ని వైభవోపేతంగా జరపడానికి పాద్యంకాని విస్మయ స్థితిలో పాదుషావారు అక్బర్ భద్రవర్తి కీర్తి దండ్రి కలు దిగంతాలదాకా పరివ్యాప్తి తాలని పరిదారి ఖిలకు కస్తూరిని మాత్రమే పంచగలిగారని తర్జనార్థిగా మాత్రం విన్నాను.

జగన్నాథుని ఈ సమాధానానికి షాజహాన్ గంభీరవదనం వెలవెలబోయింది అహ దెబ్బతిన్న అదంతా సవీన్, నవాబ్ గరీబ్ గరీబ్‌నవాబ్. అల్లాదయ. మానవజీవితం తద రంగం' ముక్తసరిగా జవాబిచ్చాడు.

పాదుషా అహం దెబ్బతిన్నదని గ్రహించిన జగన్నాథుడు వెంటనే తన ధోరణి మార్చాడు!

అంతటి విస్మయస్థితిలో జన్మించినా అక్బర్ పాదుషావారు తమ అమిత పుటనా సామర్థ్యంతో అపూర్వ రాజనీతి కౌశల్యంతో అనన్య సామాన్యమైన ధైర్యస్థయిర్యాలతో, దిగంత విభ్రాంతమైన మొగల్ సామ్రాజ్య సుందర ప్రాసాదనిర్మాత అయ్యారు కాని తండ్రకాంతకులా నిర్మిత సుందరభవన ప్రాంగణంలో పేలాదిపేల దాసదాసీ పరిదారికాబృందం సేవల్ని గైకొంటూ అనందడోలికల్లో తేలియాడుతూ రసమయ జీవనాన్ని సార్వభౌములుగడిపినా పేదకొంపలో అత్యంత సాధారణ జీవితాన్ని నేను వెళ్ళమార్చినా, భగవంతుడు చట్టం ధర్మం న్యాయాల్ని సార్వభౌమునికీ సామాన్యునికీ నవాబ్‌కీ, గరీబ్‌కీ అందరికీ సమానంగానే అనువర్తింప చేస్తాడు, జహపనా అల్లాదృష్టిలో అంతా సమానమే."

కనకపు సింహాసనం మీద కనకాన్ని కూర్చుండబెట్టితే వెనకటి బుద్ధి ఎక్కడికి పోతుంది ప్రభూ? రాదవారికి రైతుకి పోలిక తెచ్చే యితడి దురహంకారం, కట్టలు,తెంచుకు ప్రవహిస్తోంది" పండితులు మధ్యలో జోక్యం చేసుకున్నారు వల్లకీలో కూర్చునే పాదుషాయే వందనులవారి దృష్టిలో పరమాత్ముడు! దాన్ని మోసే బోయీలూ వకపులు! అనేశాడు పండిట్‌జీ!"

జగన్నాథుని స్వరంలో వెటకారం ధ్వనించింది.

వెంటనే పండిట్‌జీ లేచబోయాడు. హుర్రో మని షాజహాన్ సైగచేసే -

పాదుషాలకుండే బాధ్యతలూ బరువులూ బోయీల కుంటవా? అళ్ళర్యంతో అడిగాడు తర్కవర్తి.

"సామ్రాజ్యం బరువు భారాలూ విశాలాలే వెనక రాజకీయ ప్రయోజనాలూ, వంశగౌరవాలూ పాదుషాలని కున్నట్లు పేదవాళ్ళ కుండపు హృదయనేత్రాల్ని కప్పివేసి, మానవతనీ మమతనీ చూడనివ్వడు ప్రభూ వజ్రంలో కాంతిలా, పాముకోరల్లో విషంలా జారునిలో

(మిగతా 6 వ పేజీలో)

స్వీకారం

యువభారతి (హైదరాబాద్)
జన్మదిన ప్రత్యేక సంచిక

* * *

యలమంచిలితాలూకా సాహితీసమితి
ప్రథమ వార్షిక సంచిక
ప్రతులకు: సాహితీసమితి - యలమంచిలి
విశాఖజిల్లా.

* * *

కవిరాజు జీవితం—సాహిత్యం
రచయిత శ్రీ త్రివరనేని సుబ్బారావు
వెల: 4 రూపాయలు
ప్రతులకు: కవిరాజ సాహితీ సదనం
హైద్రాబాద్ 24

* * *

బాలవిహారం
రచయిత: శ్రీ పులిపాటి
వెల: రూపాయి
ప్రతులకు: రచయితల సమితి నూతనకల్లు
నల్లగొండజిల్లా

* * *

వీరగీతి
రచయిత: శ్రీ అడ్డేపల్లి నాగగోపాలరావు
వెల 30 పైసలు
ప్రతులకు: పద్మా ప్రచురణలు - ఏలూరు
(పశ్చిమ గోదావరి జిల్లా)

* * *

మహిళోదయ
(మాసపత్రిక)
సంపాదకురాలు
శ్రీమతి ఆర్ మనోహరం
విడి ప్రతి: అర్ధ రూపాయి
సంవత్సర చందా అరు రూపాయలు.
ప్రతులకు:
మహిళోదయ, స్వామి స్ట్రీట్,
గాంధీనగరం, విజయవాడ-3

మహాప్రస్థాన కావ్యవిమర్శపై పరామర్శ: కువిమర్శలకు జవాబు

గడచిన ఐదు దశాబ్దాల కాలంలోనూ ఆంధ్ర సాహిత్య చరిత్రలో అనేకమయిన వినూత్న ఎరిణామాలు సంభవించాయి కాల్పనికోద్యమ కవుల దగ్గర్నుంచీ అప్పుడప్పుడు కవులవరకూ ఎంతో మంది కవులు కవితా రంగంలో నూత్న ప్రయోగాలు గోరాడ అందులో కొన్ని ప్రయోగాలు సత్ఫలితాలను అందించాయి మరికొన్ని నామరూపాలేకు డాపోయాయి గత కాలంలోని కవి పనయాల్ని తిక్కన్నకి చి, కవితా రంగంలో విప్లవాన్ని సృష్టించి సాహిత్య చరిత్రలో మరో మహోజ్వల అధ్యాయాన్ని అరంభి చి భావి కవులకు మార్గదర్శకుడుగా మహాప్రస్థాన కావ్యకర్తగా మహాకవిగా నిలబడినవాడు నిలబడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి అస్సటికీ ఇప్పటికి శ్రీ శ్రీ వొక్కడే అపసిద్ధ ఆంధ్ర వాఙ్మయంలో మహాప్రస్థానానికి పాచి అయినదీ దీపెనదీ మరోకావ్యం రాలేదన్నది తిరుగులేని సత్య అయితే ఒక విమర్శకు డన్నట్టు ఎవరి శ్రీ శ్రీ? ఏమిటి ఈయన అప్పుడప్పుడూ? అదొక్కవారి శ్రీవంగా అలోచించి గాసాతి పేర్తుమ నిర్ణయించ వలసిన విషయం

ఎవరి శ్రీ శ్రీ అని ప్రశ్నించే వారికి చెప్పుతగ సమాధానం ఒక్కటే మరో ప్రసంద ప్రక్ష అని, అప్పుడ చెప్పినట్లుగా పాపన కనుండీ పద్మాలు చుట్టిచిన యన్నహా కార్మిక స్వరం పిలుపు తాను విన్నాడో తన్మహా రాజ్యం కోసం 'పదండిముందుకు అని తన నోదరు లందరినీ ముందుకునడిపాడు ఇహపోతే ఏమిటి ఈయన అత్యుదయం అని ప్రశ్నిస్తే- సమసమాజ నిర్మాణమే యీయన ధ్యేయం, సకల జనుల సౌభాగ్యమే ఈయన లక్ష్యం ఇదే శ్రీ శ్రీ కోరే అత్యుదయం ఈ సత్యాన్ని తెలుసుకోలేని తెలుసుకున్నా ఒప్పుకోలేనిదుగ్ధ ధురులు అర్థా ధురు ఐన దురాత్మరుకులూ అర్థకులైన ఆకులూ శ్రీశ్రీ మహాప్రస్థానాన్ని పెక్కు పుస్తకాలతోపోలి మహాప్రస్థాన కావ్య మీద మట్టికొట్టడానికి ప్రయత్ని దారు

సాహిత్యాన్ని తమ స్వాధీనం చేసుకొని (కమ్యూనిస్టులు) తద్వారా ప్రజలపై సర్వ అధికారం సంపాదించాలనే ప్రయత్నాని కి అంధ్రలో జరిగిన కార్యరూపమే మహాప్రస్థాన అవతరణ అని ఎమర్శకులిప్రాయం ఇక్కడే నాదొక సందేహం జాతీయత అనే పునా గోకీట్టి, మొగల్ భద్రవర్తుల కీర్తి దండ్రికల్ని పవిత్ర క్తతో పంకిలం జేశారన్న పరమ సత్యాన్నిగూడా మరువలేము ప్రభూ

అయితే సింహాసనం అధిష్ఠించిం తర్వాత సామ్రాజ్య సుస్థిరత్వానికిగూడా భంగంవాటిల్లే పరిస్థితులలో షాజాదీ మెహబున్నీసాబేగం సాహెబా వారిని ప్రేమి చిన విషయాన్ని వైతం ?' విస్మయంతోకూడా ప్రశ్నించాడు పాదుషా

"సలీమ్ పరమ పవిత్ర హృదయంతో అనార్కలీని ప్రేమి చి, భగ్నమనోరథుడై తూనలోంతరాలా దిద్దరిల్లట్లు విలసించారనే సత్యాన్ని మరువలేను ప్రభూ అసలీమ్‌జహాంగీర్‌బాదుషాగా అవతరించాక దారుణ మోహాంధకారంలో కొట్టుమిటాడి, మెహరున్నీసాబేగం భర్తనిదంపి ఆమెను చెరబట్టి అంతఃపురానికి తీసుకొచ్చి తనవశమోహన సౌందర్యలలామ అయిన ఆమెను కామించి మదిరా మానినియే జీవనధ్యేయంగా జీవితాంతం పరిగణించి మొగల్వశ ప్రతిష్ఠకీ, సామ్రాజ్య సుస్థిరత్వానికీ భంగం వాటిల్లజేశారనే సత్యాన్ని గూడా మరువలేము క్షమించండి! హృదయమీ రాజాంతఃపుర విషయాలనుగూర్చి మాట్లాడుతున్నందుకు.

'అనార్కలీని ప్రేమి చడమేంటి? మెహరున్నీసాబేగంని కామించడమేంటి? తాతకి దగ్గుణు ఎదురుతున్నవే?"

పాదుషావారు నావంటి సామాన్యునితో పరియాదక మాడుతున్నారు: మనిషి జీవితంలో వొకే వొక్కసారి వొక్కతెనే మనసారా ప్రేమించగలడు మానవ హృదయంనుండి విలయసాగర తరంగులా ఉవ్వెత్తున లేచి, జీవితాన్ని ప్రాణాన్నీ ఉక్కిరి బిక్కిరి చేసే, అప్రణయ భావాన్ని అనదడంలాడు, భాగ్యభోగ్యాలు, వంశగౌరవాలు కులమత భేదాలు, ఎలాంటి సంకుచిత స్వార్థ ప్రయోజనాలూ, అడ్డలేవు. అరావం, హృదయాన్ని ఆనంద డోలికల్లో పూగి లాలించి మైమరపిస్తుంది. కోటికోట్ల అపూర్వ వసంతాల్ని హృదయానందనోద్యాన వనంలో విరబూయిస్తుంది. అప్పుడు ప్రపంచంలో ప్రతి అణువూ సత్యంగానే దృశ్యమాన మవుతుంది. పరిస్థితులు ఎదురు తిరిగినవనాడు కళ్ళు మిరుమిట్లు గొలిపే మెరపు తీగలా అకస్మాత్తుగా అప్రణయభావం అదృశ్యమౌతుంది. దాని స్థానంలో ప్రవేశించే ప్రళయం చివికి చివికి గాలివానై బాబ్బల్లైమై కూలమై పిడుగై గుండెని దహించివేసి రూపురేఖలు గూడా లేకుండా ప్రతుకును బలికొంటుంది. పరిస్థితులు అనుకూలిస్తే చిగిర్చి, అనలుపాగి. సననులేని పలపష్ప సంపరితమైన పటవృక్షంగా అప్రణయభావమే పరిణమిస్తుంది. అంతా దైవ సంకల్పం; మానవ ప్రయత్నం: పరిస్థితుల ప్రాబల్యం అంతేగాని ప్రేయసి విషయంలో మారాంతరాలకీ, మారుబేరాలకీ అవకాశమైనా అవకాశం లేదు. ప్రేమకీ కామానికీ స్వర్గ నరకాలకున్నంత భేదం వుంది. పాదుషాలకి తమ పెళ్ళిళ్ళ వెనక, మీరు పెలవిచినట్లు రాజకీయ ప్రయోజనాలుంటాయి! కాని మావంటి సామాన్యులకి మాత్రం అకలంకమైన ప్రణయ బాంధవ్యమే పరమ ప్రయోజనంగా వుంటుంది జహపనా"

"భద్రవర్తులకి హృదయమేవుండదంటావా?'

ఉండదే? కాని రాజనీతి హృదయ మార్దవాన్ని వాత్యచేసి ప్రతుపును రెండుకాళ్ళ పశువుగామారుస్తుంది! అధికారం అంధకార లా హృదయనేత్రాల్ని కప్పివేసి, మానవతనీ మమతనీ చూడనివ్వదు ప్రభూ వజ్రంలో కాంతిలా, పాముకోరల్లో విషంలా జారునిలో

(మిగతా 6 వ పేజీలో)

గడచిన ఐదు దశాబ్దాల కాలంలోనూ ఆంధ్ర సాహిత్య చరిత్రలో అనేకమయిన వినూత్న ఎరిణామాలు సంభవించాయి కాల్పనికోద్యమ కవుల దగ్గర్నుంచీ అప్పుడప్పుడు కవులవరకూ ఎంతో మంది కవులు కవితా రంగంలో నూత్న ప్రయోగాలు గోరాడ అందులో కొన్ని ప్రయోజనాలు సత్ఫలితాలను అందించాయి మరికొన్ని నామరూపాలేకు డాపోయాయి గత కాలంలోని కవి పనయాల్ని తిక్కన్నకి చి, కవితా రంగంలో విప్లవాన్ని సృష్టించి సాహిత్య చరిత్రలో మరో మహోజ్వల అధ్యాయాన్ని అరంభి చి భావి కవులకు మార్గదర్శకుడుగా మహాప్రస్థాన కావ్యకర్తగా మహాకవిగా నిలబడినవాడు నిలబడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి అస్సటికీ ఇప్పటికి శ్రీ శ్రీ వొక్కడే అపసిద్ధ ఆంధ్ర వాఙ్మయంలో మహాప్రస్థానానికి పాచి అయినదీ దీపెనదీ మరోకావ్యం రాలేదన్నది తిరుగులేని సత్య అయితే ఒక విమర్శకు డన్నట్టు ఎవరి శ్రీ శ్రీ? ఏమిటి ఈయన అప్పుడప్పుడూ? అదొక్కవారి శ్రీవంగా అలోచించి గాసాతి పేర్తుమ నిర్ణయించ వలసిన విషయం

ఎవరి శ్రీ శ్రీ అని ప్రశ్నించే వారికి చెప్పుతగ సమాధానం ఒక్కటే మరో ప్రసంద ప్రక్ష అని, అప్పుడ చెప్పినట్లుగా పాపన కనుండీ పద్మాలు చు

ఛాయాచిత్రవారి 'మంచి మనిషి'లో జమున, ఎన్ టి రామారావు

మంచిమనిషి

గొప్ప ఆదర్శాలను గొప్ప శైలిలో చెప్పడం కొందరి పద్ధతి అందరికీ అందుబాటులో ఉండే శైలిలో గొప్ప ఆదర్శాలను అందించడం మరి కొందరి పద్ధతి ఈ రెండవ కోవకు చెందినది ఛాయా చిత్రవారి తొలి చిత్రం 'మంచిమనిషి' మంచి చెడ్డలు జన్మతః రావనే ప్రబోధాత్మకమైన కథ నటీనటులు మేటి కోవవారు. దర్శకుడుకూడ భావుకుడూ యువకుడూ అభ్యుదయ పథికుడూ అయిన వారు. ఆయన ప్రతిభకు 'పునర్జన్మ' ఇటీవలే సాక్ష్యం పలికిపోయింది

మనిషి మంచిమనిషి'గా 'చెడ్డమనిషి'గా దేనివల్ల తయారౌతున్నాడు ? పుట్టుకవల్ల ఇది నిర్ణయం కాదనీ పరిస్థితులు, అవకాశాలు, అవసరాలు దాన్ని నిర్ణయిస్తాయని ఈ కథలోని సారాంశం

కథనం సహృదయులకూ సాధారణులకూ ఇద్దరికీ ఖులాసాగా వుండే పద్ధతిలో నడచింది రామారావు అజిత్‌సింగ్ కుస్తీ పోటీలు ఈ దృష్టితోనే ఏర్పరచినట్లుంది!

వీరయ్య వేణు, వాసు ఈ మూడు పాత్రలలో 'మంచిమనిషి' కానివాడు ఎవరూలేరు ఒకరు దొంగకాకపోయినా, మీ నాన్నదొంగ. మీ తాత దొంగ, కనుక నీవు దొంగవు కాకతప్పవు అని 'దొంగ'గా ముద్రవేయవడినవారు మరొకరు కలవారి సంతానమైనా పరిస్థితుల ప్రాబల్యంవల్ల దొంగతనం వృత్తిగా చేసుకొన్న హృదయం నశించని దొంగ ఇంకొకరు, పుట్టింది పేదకడుపులోనైనా అవకాశాలు లభ్యమైనందున సంస్కారం కలిగి యుండడంతోపాటు సంవద్గర్వమూ లేనివారు

వీరయ్య (మిక్కిలినేని) కాయకష్టం చేసుకొని బ్రతికేవాడు గర్భిణిగావున్న భార్య మంగమ్మకు నొప్పులువచ్చినపడిపోయింది తత్తరపడిన వీరయ్య డాక్టర్ కొరకు పరుగెత్తుకొని వెళ్ళుతూంటే, అతనిని దొంగ అని పోలీసులు పట్టుకొన్నారు వీ జేబులో దొంగ సొత్తు దొరికింది, కనుక నీవు దొంగవు కాకతప్ప దన్నాడు శిక్షవడింది. పాపం అసొత్తు తన జేబులోకి ఎలా వచ్చిందో ఆ దొంగకు తెలియనే తెలియదు

న్యాయవిచారణా శైలి అతన్ని నిజంగా 'దొ గ'నుగా చేసింది. భార్యనుచూచే అత్రం కొద్దీ తప్పించుకొన్నారు అస్పత్రికి పరుగెత్తాడు కాని భార్య చనిపోయింది. శిక్షవు మిగిలారు

తనకు శిక్షవేయించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంగనాథం (గుమ్మడి) భార్య (హేమలత)కు అక్కడే కాపుపు జరిగింది రంగనాథం కూడా భార్యను చూడవచ్చారు

వీరయ్యలో క్రోధాకరగిలిందీ తన కొడుకు వికారిగా, హీనుడుగా తిరుగాడు. తన కష్టతీరాలి; ఈ రెండు అభిప్రాయాలు కలగగానే పర్యవసు భయపెట్టి పిల్లలను తారుమారు చేయించి. రంగనాథం కొడుకును తాను తీసుకున్నాడు ఇ తలో తిరిగి అరెస్టయ్యాడు వీరయ్య పొరుగింటిమనవిది లక్ష్మీకాంతమ్మ, పిల్లవాడు వేణూను పెంచింది.

విడుదలైన వీరయ్య రంగనాథం కొడుకుగా పెరుగుతున్న వాసును అపాయంనుండి కాపాడిన వరితంగా ఆ ఇంట్లో పని దొరికింది వాసూ, వేణూ ఒకింట్లోనే పెరిగారు.

వాసు చుట్టినరోజున వీరయ్య అతనిని ముద్దాడిన తీరూ స్థలమూ యింట్లోవారికి భయ సంశయాలు కలిగించాయి. అతనిని దొంగ వీరయ్య రంగనాథం గుర్తించినందున తిరిగి వీరయ్యకు జైలు తప్పలేదు వేణు వీడుల్లో పడ్డాడు. ఆకలి అతనికి దొంగతనం"నేర్పింది

వాసు (జగ్గయ్య) లాయర్ అయ్యాడు అతని మేనత్త కూతురు సుశీల (జమున) ఆ ఊళ్లోనే పెరిగి డాక్టర్ పరీక్ష పాసయింది ఇద్దరికీ పెళ్ళి చేయాలని రంగినాథం దంపతుల ఆశ

కాని సుశీల మనస్సును వేణు (రామారావు) దొంగిలించియున్నాడు అతణ్ణి ఆమె దొంగ అనుకోలేదు దొంగ అనే వార్తలుమె చెవినబడే వరకి వేణులో పశ్చాత్తాపం కలిగింది. ఆటో మేటిక్ తాళంగల ఇనప్పెట్టెలో దిగబడిపోయిన పోలీస్ అధికారి పాపమ రక్షించేందుకు తన 'శౌర్య నైపుణ్యం' బహిరంగంగా వినియోగించవలసివచ్చింది ఎలితంగా అతడు పోలీసులకు దొరక్కుండా తిరిగే గజదొంగగా గుర్తించబడి శిక్షింపబడ్డాడు.

వేణులోని మంచితనం గుర్తించిన వాసు వేణు తరపు వకీలుగా పనిచేశాడు న్యాయమూర్తి అయిన రంగనాథంకూడా అతని దయాదాక్షిణ్యాన్ని ప్రశంసించినా చట్టకీర్త్యా శిక్ష అని వార్యం గనక మూడుమాసాల వైదుపేశాడు

శిక్షవుల్ని మార్చివేసిన నన్ను మూలంగా ఇన్నాళ్ళుగా దాచి వుంచబడిన రహస్యం వీరయ్య అనుమతితో బయటకు పొక్కింది. వాసూ వేణూ నిద్దరినీ రంగనాథం కుమారులుగా స్వీకరించాడు వేణూ మతిలేలకు పెండ్లి చేశాడు

కథాంశం మామూలుదేకావచ్చు కాని ప్రత్యేగాత్మ కథనం హాయిగా నడిచింది. నటీనటులను అందంగా నటించేయడంలో అతని శ్రద్ధ వ్యక్తంగా అగుపడుతూనే వుంటుంది. డబ్బు యిస్తడ్వారా సుశీలతోచిస్నేహం వదలమని అడ్డి కోరినప్పుడు వేణుచే సమాధానమిప్పించిన తీరు వేణులో పశ్చాత్తాపానికి కారణమయిన

'మంచి మనిషి లో వీరయ్యగా మిక్కిలినేని

పెరిగిన గడ్డమూ కావచ్చు కాని ఆ పాత్రను మిక్కిలినేని అసామాన్యంగా నటించారు. మనకున్న క్యారెక్టర్ యాక్టర్లలో అయనకూడ ఒకరైనాడు. నిజానికి ఎప్పుడో అయివున్నారు అసలే అందవతి అయిన జమున - ఆమె

నిర్మాణం: ఛాయా చిత్ర
నిర్మాత : కె. నుబ్బరాజు
కథనం, దర్శకత్వం: కె ప్రత్యగాత్మ
కథ, మాటలు పినిశెట్టి
పాటలు:
కొనరాజు శ్రీశ్రీ నారాయణరెడ్డి దాశరథి
సంగీతం:
ఎస్ రాజేశ్వరరావు, టి చంపతిరావు
ఛాయ: ఎం కె రాజు
నృత్యం: పసుమర్తి రెడ్డి జోసప్
కళ: ఎస్ కృష్ణారావు
నేపథ్యగానం:
మంటపాల, మాధవపెద్ది నిజాంపురం, సుశీల, జానకి, పి. బి శ్రీనివాస్
విడుదల వాణీ ఫిలింస్
నటీనటులు: ఎన్ టి రామారావు జగ్గయ్య జమున, గుమ్మడి మిక్కిలినేని హేమలత గీతాంజలి పద్మనాభం, భానుమతి (జూనియర్) లక్ష్మీకాంతమ్మ, రాజబాబు, నూతన నటుడు త్యాగరాజు గెస్టు ఆర్టిస్టులు: రమణారెడ్డి, బాలయ్య, సంధ్య అజిత్‌సింగ్

పాత్రనూ నటనను మరింత అందవంతం చేసింది. ఛాయాగ్రాహకుడు మరీ అందంగా చిత్రించాడామెను

రామారావు, జగ్గయ్యల సామర్థ్యంపై గుమ్మడినటనపై క్రొత్తగా చెప్పవలసిందేలేదు

పాటలు అరు వాటిలో పాహిత్యం కంటే సంగీతం లోనే తీపి ఎక్కువగా కనిపించింది పన్నివేళ సౌందర్యం ఛాయాగ్రాహకుని చిత్రీకరణా బలంకూడా దీనికి కారణం కావచ్చు అలాంటిపాటలు నాల్గు ఏమండీ ఏమండోయ్ "అంతగా నను చూడకు" "రాననుకున్నావేమో, వలపు తోటలో విరిసినదానా" పాటలు

ఎం కె రాజు ఛాయాగ్రాహకత్వంప్రశంసాపాత్రం తీరద్యశ్యాలు జలప్రవాహ దృశ్యాలు గల పన్నివేళాలప్పుడు అతడెన్నుకొన్న కోణాలు అంద గా వసందుగా వున్నవి

పోలీస్ కానిస్టేబుల్ కావాలన్న "పోలీస్ వెంకటస్వామి (అ) గా పద్మనాభం. అతని ప్రియురాలు నర్స్ గా గీతాంజలి హాస్యం అందించారు

చెవులు మార్మోగేవుండి కన్నులు లేవి న్యాయశాస్త్రాన్నీ. రెండూలేని నమాటాన్ని-

సినిమా

భారతీయశిల్పులఉత్కృష్టసంపద

ఖజురహో శిల్ప సంపద

ఖజురహో అన్న కీర్తికతో ఫిల్మ్స్ విభాగంవారు తయారుచేసిన డాక్యుమెంటరీ చిత్రం ఈ నెల 6 వ తేదీన దేశమంతటా విడుదలయింది దేవతలకు నిలయమని పేరు గడించిన ఖజురహోలోని విశేషాలను ఈ చిత్రంలో చూపించారు

హిందూమత పునరుద్ధరణ సందర్భంలో దేశంలో శిల్ప శాస్త్రరీత్యా గొప్ప పేరు గడించిన అద్భుత దేవాలయాలు చాలా వెలిశాయి మధ్య భారతదేశంలోని ఖజురహోలోలో యిటువంటి దేవాలయాలను చూపించారు.

చారిత్రాత్మక కట్టడాల పరిరక్షణకుగాను భారత దేశ లో ఈ నెల 1 నుంచి 15 వరకు సమితి విద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక సంఘం అమలు జరిపే ఉద్యమం సందర్భంగా ఈ చిత్రాన్ని విడుదల చేశారు.

వ్యాఖ్య -

ఖజురహో ఫిల్మ్స్ విభాగం చిత్రించినతీరు ఎంతో ప్రశంసనీయంగావుంది దానికి తక్కువి వ్యాఖ్యానంకూడా చెప్పబడింది ఒక్కొక్క శిల్ప విశేషాన్ని చూపుతూ ఆ శిల్పి రచనలో శిల్పి ఊహలు అతనిలక్ష్యం ఇవై వుంటుందన్నవ్యాఖ్యానం వింటుంటే ఆ శిల్పుల సంకల్ప సంపదకూ శిల్పరచనా ప్రావీణ్యత కూ తోహోదు చేస్తాం విషయజ్ఞులైనవారు ఆనంద పడేలా నడచింది ఆ చిత్రీకరణా ఆ విశదీకరణా, ఇందుకు ఫిల్మ్స్ విభాగం ఎంతయినా అభినందనీయం

అయితే ఇదే సందర్భంలో వారి కొక సూచన చేయడం అప్రస్తుతమైనదికాదు.దక్షిణ దేశంలో ముఖ్యంగా ఆంధ్రలో అటువంటి అపురూపమైనశిల్ప సంపదవుంది.కాలపుచుపువికికిన దృష్టికి గురియౌతూ ఇటీవలి పురాతత్వ శాఖ వారి స్వల్ప మరమ్మతుల పాయంతో యింకా తమరామణీయకత్వాన్ని అందాన్ని, లా ఏదజల్లుకుంటూ ఆశిల్పాలున్నవి ఇటువంటి వాటినికూడ ఈవిభాగంవారు చిత్రించి యావద్దేశానికి వాటినీ, వాటి చరిత్రనూ తెలియజెప్పుతారని ఆశించడమే ఆ సూచన

శ్రీ వీరేశలింగంగారిపై డాక్యుమెంటరీ

శ్రీ వీరేశలింగం పంతులుగారి జీవితాన్ని ఒక డాక్యుమెంటరీగా నిర్మించడానికి భారత ప్రభుత్వం ప్రసాద్ ప్రొడక్షన్సువారిని నియమించినట్లు దీనికి రచయిత శ్రీ ఎ విశ్వేశ్వరరావు స్క్రిప్టు వ్రాస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీశైలచిత్ర పౌరాణికం

'శ్రీశైల చిత్ర' అనే సంస్థ ప్రముఖ తారాగణంతో ఒక విశిష్ట పౌరాణిక చిత్రాన్ని నిర్మించబోతున్నారు ప్రస్తుతం"అశ్వమోహిని' అని నామకరణం చేసిన యీ చిత్రంలో కొందరు క్రొత్త నటులను పరిచయంచేస్తారు. ఈ చిత్రానికి రచన : తాండ్ర సుబ్రహ్మణ్యం. నిర్మాత కురిచేటి నాగానంద్
ప్రస్తుతం పేనరువద్కు జరుగుతున్నది.

భక్త రామదాసు"లో
రామదాసు (తహశీల్దారు)గా నాగయ్య

ధనాన్ని మాత్రమే గౌరవించే సమాజాన్ని - కథకుడూ కథనకారీ అవకాశం చిక్కినప్పుడల్లా బాగానే దులిపివేశారు

అదర్శాన్ని ఆర్థిక విజయాపేక్షనూ దృష్టిలో పెట్టుకొని అదంగా కలిసి మధ్యే మార్గంలో నడిపిన ఈ చిత్రం రచయిత గానూ దర్శకుడుగానూ,వ్రత్యగాత్మకలిగియున్న ప్రతిభకు గుర్తు మొదటి ప్రయత్నం అయినా ఛాయాచిత్ర సంస్థ సమర్థతకు విదర్శనం

కుటుంబ నియంత్రణపై కార్టూన్‌కు కామన్‌వెల్తు ఫిల్ము బహుమతులు

భారత ప్రభుత్వ రేడియో సమాచారశాఖ తాలూకు ఫిల్మ్స్ విభాగంనిర్మించిన పెద్ద సమస్య 'అనే రంగుల కార్టూన్ చిత్రానికి 1964 వ సంవత్సరపు కామన్వెల్తు ఫిల్ము బహుమతి లభించింది. లండన్‌లోని అర్బ్స్‌రాయల్ సొసైటీ ఇచ్చిన ఈ బహుమతులను ప్రతి సంవత్సరం కామన్వెల్తులో సత్యత్వంగల ఒక దేశానికి (బిటన్ మినహాగా) ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం నిర్మించినందుకుగాను బహూకరించడం జరుగుతోంది. ఈ సంవత్సరం నిర్వహించిన పోటీకి ఈ సంవత్సరం ఆస్ట్రేలియా కెనడా సింహళం, ఫీజీ, హాంగ్‌కాంగ్, ఇండియా న్యూజిలాండ్, పాకిస్తాన్‌లనుంచి చిత్రాలు వచ్చాయి

కామన్వెల్తు ఫిల్ము బహుమతి లభించిన ఈ భారతీయ డాక్యుమెంటరీ చిత్రానికి కుటుంబ నియంత్రణ సమస్య ఇతివృత్తం బహు సంతానంతల ఒక సాధారణ రైతు జీవితం ఆధారంగా కథ అల్లి వివిధ సన్నివేశాలు కల్పించి కుటుంబ నియంత్రణ ఎంత అవసరమో దానివలన ఎన్ని ప్రయోజనాలు కలుగగలవో ఈ చిత్రంలో వివరించబడింది.

దోస్తీపవిత్రతను తెలిపే "దోస్తీ"

రామూ ఒక కుంటిపిల్లవాడు మరొక గ్రద్ది పిల్లవాడు మోహన్ వీరే దోస్తీలో ముఖ్యపాత్రలు ఈ ఇద్దరూ నిరాధారులు రోడ్డు ప్రమాదంలో చిక్కుకొనబోతున్న మోహన్‌ను రామూ తప్పిస్తాడు అప్పటినుండి వారిద్దరికీ దోస్తీ" అరంభమైంది ఉభయులకూ మంచి కంఠముంది వినోద ప్రదర్శనలిచ్చి బ్రతుకుతూ వుంటారు ఫలితంగా అప్పటికే కాస్త చదువుకొన్న రామూ తన విద్యను ఇంకా కొనసాగించటానికి వీలయింది కాని తప్పిపోయిన తన అక్క మీనాను మోహన్ ఒకనాడు బస్తీలో ఎలాగో కనుగొన్నా ఆమె మాత్రం అప్పటికి మాట్లాడ లేదు ఆమె అప్పుడు ఒక నర్సు

రామూ - మోహన్‌లకు పరిచయమయిన భాగ్యవంతులపిల్ల మంజుల చనిపోయింది

శర్మ అనే ఒక మేధావి పాయింతో రామూ యూనివర్సిటీ పస్టుగా వస్తాడు మోహన్ రామూల మధ్య ఏదో పైమనస్యం వచ్చి విడిపోయారుకూడ

జబ్బుచేసిన మోహన్‌కు వాళ్ళ అక్క సపర్యలు చేస్తోంది తన దడువుకు కట్టిన ఫీజును గతించిన శర్మాజీ కట్టినట్లుగా నటించిన మోహన్ స్నేహ హృదయం రామూను ద్రవీభూతుణ్ణి చేసింది. మీనా, మోహన్, రామూలూ తిరిగి కలుసుకున్నారు

ప్రతివారూ చదివేలా దోస్తీ విగురించిన ఈకథను నశ్యేన్‌బోస్ నిర్మించారంటున్నారు, శ్రీ లక్ష్మీకాంత ప్యారేలాల్ సంగీతదర్శకులు రామూ మోహన్ లుగా సుశీల్‌కుమార్ సుధీర్‌కుమార్, మీనాగా ఉమ, మంజులగా దేవీ వరీదా మంజుల అన్నగా సంజయ్ నటించారు

రాజశ్రీ వారిద్వారా ఇది త్వరలో ఆంధ్రలో విడుదల కానున్నది

రిపబ్లిక్ ప్రొడక్షన్సు వారి 'బాబ్బియుద్ధం' పూర్తి అయింది. ప్రస్తుతం రీ రికార్డింగు జరుగుతుంది డిసెంబర్‌లో దీన్ని నవయుగ వారు విడుదల చేస్తారు

'సుమంగళి' లో సావిత్రి, నాగేశ్వరరావు

రాతియుగ జీవితం తెలిపే 'కపాళ నరకద్వీపం'

నేటి మనిషికీ, రాతియుగం మనిషికి భౌతిక పద్ధతమే కష్టం, వారి చేష్టలు భయంకరం శత్రువుల తలలు నరకడం పుర్రెలను హారంగా ధరించడం బీతిగొలిపే దిగంబరత్వం నాటి మనిషి లక్షణాలు, నేటి మనిషి, నాటి మనిషినిచూచి ఆశ్చర్యంతోపాటు అదరినపడు తాడు ఈలాంటి రాక్షసప్రాయుడలు జీవితం గడిపిన మనిషి ఏడువేలేండ్ల నాటవాడు.

కాని యింకా అతని లక్షణాలు గల సంతతి భూమిపై నున్నారు ఇండోనీషియా ఆస్ట్రేలియాలమధ్య 'న్యూగినీ'లో ఇలాంటి రాతియుగంనమస్కులున్నారట వారినిగురించిన చిత్రమే 'కపాలనరక ద్వీపం.'

భీతిగొలిపే ఆ ప్రాంతంలో ప్రవేశించారూ డచ్చివారు ఏడుమాసాలాపాటు వుండి, ఈ చిత్రాన్ని తయారు చేశారట.

ఇందుకై వీరు ఎత్తైన మంచు పర్వతాలలో శీతలమైన 132 డిగ్రీల ఉష్ణోగ్రత గల అడవుల్లో తిరుగ వలసి వచ్చిందట

ఆస్కార్ బహుమతిని పొందిన ఈ చిత్రాన్ని విజయవాడ నవరంగ్‌లో గత శుక్రవారం విడుదల చేశారు.

'వీరాభిమన్య'

రాజ్యలక్ష్మీ ప్రొడక్షన్స్‌వారి పౌరాణికచిత్రం 'వీరాభిమన్య' షూటింగ్ ఇటీవల కొన్నిరోజుల పాటు సాగింది. 40 వేల రూపాయల విలువ గల సెట్ నిర్మించి అందులో శ్రీకృష్ణుని రాయబారాన్ని చిత్రీకరించారు దాదాపు ఎక్కువ సంఖ్యలోనే పన్నివేళాలను తీశారని వార్త కొన్ని ట్రిక్ షాట్లను కూడా ఈ సెట్‌పై తీశారు ఈ పన్నివేళా లన్నిటిలోనూ రామారావు ఎక్కువగా పాలొన్నాడు శ్రీకృష్ణునికి స్వాగతపూర్వకమైన ఒక నృత్యాన్ని చిత్రీకరించారు ప్రస్తుతం విరాటరాజు మందిరంలో షూటింగ్ సాగుతున్నది ఇదికూడా తారిపెట్టే

'దేవత'

రామారావు, సావిత్రి ముఖ్య పాత్రధారులుగా, నటుడు పద్మనాభం రేఖా అండ్ మురళీ ఆర్ట్సుద్వారా,క్రిందనిర్మించతలపెట్టిన సాంఘిక చిత్రం 'దేవత'కు ఇటీవల గోల్డెన్ స్టూడియోలో ముహూర్తం జరిగింది. వి ఎస్ రెడ్డి త్రివిక్రమరావు మొదలగువారు హాజరయారు రచయిత వీటూరి వ్రాసిన రెండు పాటలను ఆరోజున రికార్డు చేశారు ఇందులో సావిత్రి ద్విపాత్రాభినయం వుంటుందట. పద్మనాభం హాస్యపాత్రను ధరిస్తారు సంగీతం: కోదండపాణి కళ వి. ఎస్ కృష్ణ ఛాయ: ఎం. జి సింగ్. దర్శకుడు: హేమాంబరధరరావు.

సురేశ్ ప్రొడక్షన్సు శ్రీకృష్ణ తులాభారం

సురేశ్ ప్రొడక్షన్సువారు నిర్మించ తలపెట్టిన శ్రీకృష్ణతులాభారం"లో కొన్ని ముఖ్య పాత్రధారుల పేరు లివ్వడం తెలిసాయి శ్రీ తాపీ చాణక్య దర్శకత్వాన వచ్చే జనవరి నుండి సెట్టు పైకి వెళ్ళనున్న ఈ చిత్రంలో శ్రీకృష్ణుడుగా రామారావు, రుక్మిణిగా అంజలీ

త్వరలో విడుదల కానున్న
'వారసత్వం'లో రామారావు

దేవి నారదుడుగా కాంతారావు దేవేంద్రుడుగా ఎస్ వి రంగారావు రంభగా ఎల్ విజయలక్ష్మి, సత్యభామగా జమున నటిస్తారని తెలుస్తున్నది సంగీతం: పెండ్యాల; సంభాషణలు సముద్రాల;

పౌరాణిక చిత్రాలకు శ్రీ చాణక్య దర్శకత్వం వహించడం ఇదే ప్రథమం.

కోటలోపిల్ల కోటలో రాణి" లో
గౌరిగా రాజశ్రీ

తోటలోపిల్ల కోటలో రాణి

ఇటీవల 'బంగారు తిమ్మరాజు' చిత్రం నిర్మించిన గౌరీ ప్రొడక్షన్సు వారి తదుపరి చిత్రమే ఈ 'కోటలోపిల్ల కోటలోరాణి'

యథా ప్రకారం కత్తియుద్ధాలు మంత్ర మహిమలు, మాయలు, నాగకన్యల వర ప్రసాదాలు ప్రేరణంతువుల పోరాటాలు సింహంతో మనిషి పోరాటం వీటన్నిటికీతోడు ట్రిక్ ఫొటోగ్రఫీ తంత్రం, విలన్ దుర్మార్గాలు అన్నీ మామూలే

కథ కూడ యథాప్రకారం పద్దుణవంతుడయిన రాజు; అటువంటివాడే అయిన అతని తమ్ముడు; కామాంధుడూ రాజ్యధికార విపాసీ అయిన సేనాధిపతి ఈ మొదలయిన ముఖ్య పాత్రలతో చేరివుంది

అనగనగా మణిపురదేశానికి కామపాలుడను రాజు (ప్రభాకరరెడ్డి) ప్రదువు తనకూ తన

నిర్మాణం: గౌరీ ప్రొడక్షన్స్
నిర్మాత : పై వి రావు
కథ, స్క్రీన్‌ప్లే: ఎస్ భావనారాయణ
మాటలు పాటలు: వీటూరి
సంగీతం: కోదండపాణి
ఛాయ : వేణు
నృత్యం : చోప్రా
కళ ఏ ఎస్ మీనన్
నేపథ్యగానం:
జమునారాణి పి బి శ్రీనివాస్ జానకి మాధవపెద్ది సత్యం బె గుజారు లత
విడుదల: పూర్ణా పిక్చర్స్
నటీనటులు: కాంతారావు రాజనాల, రాజబాబు, ప్రభాకరరెడ్డి రదలవాడ, పేకేటి శె వి. ఎస్ శర్మ, రాజశ్రీ, ఎల్ విజయలక్ష్మి గీతాంజలి, జయంతి, వాణిశ్రీ మొదలగువారు

భార్యకూ వృద్ధాప్యం రాకుండేందుకు 'యౌవనఫలం' ఆనేదాన్ని కొరుతాడు అది లభ్యమైనప్పటికీ అతని భార్య మరొకరిని వలచిన సంగతి చూచి విరక్తుడై తమ్ముడు విజయ్ (కాంతారావు)కు రాజ్యంఒప్పగించి వదలివెళ్ళుతాడు రాజ్యంకొరకూ గౌరి (రాజశ్రీ) అనే శ్రీ కొరకూ ఆశించిన దుష్టుడు దుర్జయునికీ (రాజనాల), విజయ్‌కూ జరిగే పోరాటాలే తర్వాతి కథ దుర్జయుని మరణం, శ్రీలసౌశీల్య వల్ల విజయ్‌కు ఏర్పడియున్న అపోహల నివారణతో కథ సమాప్తి

రాజు భార్య రాగవతిగా జయంతి, వర్తకవందలగా ఎల్ విజయలక్ష్మి ప్రియంవదఅనే నాగకన్యగా గీతాంజలి శ్రీమతిగా వాణిశ్రీ, హాస్యపాత్రలు 'కాకారాయుడు"గా పేకేటి, ఏకాంతంగా రాజబాబులు నటించారు

కథ రీత్యా పురుషపాత్రలలో శ్రీ పాత్రలు కూడ ప్రాధాన్యం వహించాయి రాజశ్రీ, గీతాంజలి విజయలక్ష్మి వాణిశ్రీ జయంతి ఈ యువ నటీమణులు తమ తమ పాత్రలను బాగా నటించారు

బంగారు తిమ్మరాజు" కంటే దీన్ని అ తరహా ప్రజలకు నచ్చే విధంగా తీశారు.

'హఫ్ దార్'

నాయికగా నజరీన్ నాయకుడుగా (ద్విపాత్రాభినయంలో) స్టంట్ హీరో రంజన్ నటించిన శ్రీ గణేశ్ చిత్ర వారి 'హఫ్‌దార్' జానపద చిత్రం కవలపిల్లలలో ఒకడు రాజుగా మరొకడుపేదగా పెరిగినస్టంట్ ప్రధానచిత్రమిది.

పెద్దవాడు అజిత్ రాకుమారి మధుమతిపిచిన్నవాడు రంజన్ తనను చిన్ననాటినుండి ప్రేమిస్తున్న మరొకయువతినీ పెండ్లాడుతాడు

కొంత కాలంగా కనుపించని రంజన్ తిరిగి యిందులో స్టంట్ హీరోగా కనిపించారు అదీ ద్విపాత్రాభినయంలో రాకుమారి మధుమతిగా నజరీన్ బాగా నటించింది.

బులోసి రాజి సంగీత దర్శకత్వం పి ఎస్ వాల్లే దర్శకత్వం మహాందాసు విడుదల : పద్మా పిక్చర్స్

పండితసన్యాసం

[శేష పేజీ తరువాయి]

దందలత్వంలో అధికారంలో అంధకారం ఉంది ప్రభూ "

'మరి యింతవరకూ అక్బర్ పాదుషా వారిని ప్రశంసించాడు గదా

నిజమే అక్బర్ సార్వభౌములు రెండు నేపులా వదునున్న కత్తి రాజనీతి మొదట పుట్టి పెరవ వారు జన్మించారు! ఆయనదృష్టిలో ప్రణయమన్నా, ప్రళయమన్నా శృంగారమన్నా సంగ్రామమన్నా వొకటే ఆయన ప్రబోధించిన హిందూ మహమ్మదీయ ఐక్యతనే అంగీకరిస్తాంగాని, వంశ గౌరవంకోసం దిక్కులేని అనార్కలీకి జీవ సమాధి కట్టిన వారి ప్రవర్తననీ ప్రవృత్తినీ నిర్భయంగా గర్హిస్తున్నందుకు అగ్రహించక అనుగ్రహించండి

రాజధిక్కారనేరం!" మందిట్‌జీ గర్జించాడు

కొందర వడకండి పండిట్‌జీ మేం కల్లో గూడా పూహించని విషయాల్ని, ఈ యువక పండితుడు మాదృష్టికి తెస్తున్నారు ఏది ఏమయినా మా అంతఃపుర గౌరవ మర్యాదలకి భిన్నంగా మా పరివారికను నీకు అనుగ్రహించడం మమ్మల్ని మేమే అవమాన పరచుకోవడం అది అసంభవం "

చేబట్టితే ఆపారసీక కన్యనే చేబడతా లేదా . . ." వాక్యం మధ్యలోనే ఆగిపోయింది

లేదా అనార్కలీలా సజీవ సమాధి చెయ్యబడడానికి . . . . షాజహాన్ వాక్యాన్ని పూర్తిచేయలేదు

నిద్రపడతాను' అండితంగా చెప్పివేశారు జగన్నాథుడు

శహబ్బాష్ జగన్నాథా నీగుండెలో ఇంతగా మరులుగొల్పి మమకరేపిన యీ సుందరిని యిప్పుడేనా చూచింది ?

' ఎన్నవిస్తున్నాను. ఆలకించండి జహాపనా. నేను ఆంధ్రప్రదేశం నుండి అగ్రనగరానికి తమ దర్శనార్థం వొచ్చిన రోజులూ వొకనాడు పవిత్రయమునా ప్రవాహంలో స్నానంజేసి సూర్యభగవానుడికి అర్ఘ పాద్యాలను సమర్పించి తిరిగివొస్తూ వొస్తునే నిర్మిస్తోన్న తాజ్‌మహాల్ సౌందర్యాన్ని తదేక దృష్టితో తిలకిస్తూ నాలో నేనే తన్మయత్వం తెందుకూ ఆ మహా శిల్పి బందంలో గోపరించిన, భావకందని ఏదో వెలితి గూర్చి మథనపడుతూ నిశ్చేష్టుడన్నై నిలబడివున్నా కనుచూపు మేరలో, పల్లకీలో బాజాదారి అంతఃపుర కాంతామణులు విచ్చు కత్తుల కాపలాతో ఆ ప్రాంతానికి వొచ్చారు. తాజ్‌ని చూస్తోన్న నాదృష్టి అకస్మాత్తుగా ఈ కన్యపై పడింది. ఎరి మనోవేగంతో నఖశిఖ పర్యంతం ఆమెపై ప్రసరించింది తాజ్‌లో, ఏది లోపించి వెలితిగా వు దో, ఆ అనిర్వచనీయమైన జీవకళ ఆ హృదయమార్దవం, ఆ లేత గులాబీ పూరెక్కల సోయగం, ఈ కన్యలో కనిపించింది. అపూర్వ జీవ కళతో నిత్య నూతన రామణీయకత్వంతో విరజిల్లే ఏ ఊహా సుందరిని నేను అహో రాత్రాలూ చీకటిలో నా కుటిలో మననంజేస్తూ, తపించి, తపించి పరితపించానో, ఆ సుందరి నిత్యనూతన త్వాన్ని అంగాంగాన అణు వణువూన పుణికి పుచ్చుకొని నిండు జీవంతో పండు వెన్నెలమిలా నా కళ్ళ ఎదుటే ఈమె ప్రత్యక్షమైంది తొలి చూపులోనే వలపు ఆమెను ముంచెత్తుతుండగా నిశ్చల జీవ సమాధిలో ప్రాచీన రుషులు అనుభవించిన పరిపూర్ణ ప్రశాంతతని ఆమె పదనంలో తిలకించాను ఆ నేత్రాల్లో ఏ మానవ భాషా వ్యక్తం చేయలేని అవ్యక్త మధుర మంజుల ప్రణయ భావాలూ, దారుణ భీకర భావిన హెచలూవిన్నాను నాహృదయం బ్రహ్మానందంలో నటరాజ తాండవం జేసింది గండశిలలనుండి వండు వెన్నెల్ని సృష్టించే అమర గాయకుడు తాన్‌సేన్ స్వరంలో గాన మాధుర్యాన్ని పైతం గేలి జేసే ఆమె మార్దవ స్వరం నా కర్ణం కాని భావలో మాట్లాడుతోంటే 'గూడం సూపుర కళ్ళమాత్ర మసి మేతాంతం శృతే పాతయేత్' అన్నట్లు నా బుద్ధినీ వివేకాన్నీ అంతరాంత రాళాలనీ దాటి నన్ను ఆనంద పారవశ్యంలో ముంచి

సంక్రాంతికి రానున్న శ్రీనిలయంవారి 'శ్రీమతి'

దాదాపు పూర్తి కావస్తున్న శ్రీనిలయం చిత్రవారి తొలిచిత్రానికి 'శ్రీమతి'అని పేరు పెట్టారు దీనిని సంక్రాంతికి విడుదలచేస్తారని తెలుస్తున్నది. ఇందులో కాంతారావు శారదా వాసంతి ప్రధాన భూమికలను నిర్వహించారు ఇంకా దలం నాగయ్య అల్లు రామలింగయ్య పేకేటి బాలకృష్ణ సత్యనారాయణ. శేశే డా॥ రాజారావు, మీనాకుమారి నిర్మల సూర్యకళ కె వి ఎస్ శర్మ, వరలక్ష్మి'మున్నగువారు నటించారు. శ్రీ వి వి. రెడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంగీతం; విద్యాసందం కథనము నిర్మాత: వి ఎస్ రాయుడు; ఛాయ: వరదరాజన్; కళ: రంగారావు రచన: వీటూరి పాటలు: శ్రీశ్రీ ఆరుద్ర వీటూరి; నేపథ్యగానం: మంటపాల, సుశీల, పిఠాపురం; నృత్యాలు:

వీరు తమ రెండవ చిత్రం పేరును శ్రీవాడు" అని అప్పుడే ప్రకటించి వేశారు

భారత స్త్రీ జీవితంలో ప్రేమ కామాలకుగల స్థానం గురించిన దర్శనమే "శ్రీమతి ఇతివృత్తమట. ఆమె హృదయంలో ప్రేమ కున్న స్థానాన్ని "కామ మాశ్రమించలేదని ఈ కథ విరూపిస్తుందని అంటున్నారు —

'దూర్-కి-ఆవాజ్'

దేవేంద్ర గోయెల్స్‌వారి 'దూర్-కి-ఆవాజ్' ఈస్ట్‌మన్ కలర్ చిత్రం ఈ శనివారంనాడు విజయవాడ శ్రీనివాస మహల్‌లోనూ నెల్లూరు న్యూటాకీస్‌లోనూ అపరాజిత వారిచే విడుదల అయింది. ఇందులో సయీరాబానూ జాయ్ ముఖర్జీ నాయికా నాయకులుగా నటించారు

1964 జనవరినుంచి ఇంతవరకు ఆపసీతి విద్యాలనక్రింద 110 కేసులను కేంద్ర అవరాధ పరిశోధకశాఖ పట్టుకొన్నది.

* * *

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ స